# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శనివారం 24 మే 2025 | పేజీలు : 06


## అన్ని ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణ జరిపించాలి




# ధాన్యం కొనుగోళ్ళను త్వరితగతిన పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని పిఎసిఎస్, ఐకెపి సెంటర్లలో ధాన్యపు కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, రానున్న సీజన్లో రైతులు పంట వేసుకునేందుకు డబ్బులు ఖాతాలో జమ అయ్యేటట్లు చూడాలని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన పోచంపల్లి మండలం దంతూర్ గ్రామంలో పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో అకాల వర్షాలు వస్తున్నందున రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెంట వెంటనే పూర్తిచేసి ఎక్కడ ఆలస్యం జరగకుండా లారీలను తరలించి ధాన్యపు బస్తాలు డంపింగ్ చేసి ప్రక్రియను ఎక్కడ ఆగిపోకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కొన్నిచోట్ల సిబ్బంది విధుల పట్ల అలసత్వం వహిస్తున్నారని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని ఆయన స్పష్టం చేశారు. పోచంపల్లి తహసిల్దారు పి.శ్రీనివాస్ రెడ్డి రెవెన్యూ ఇన్స్పెక్టర్ గుత్తా వెంకట్ రెడ్డి, కొనుగోలు సెంటర్ల నిర్వహణ సిబ్బంది రైతులు ఆయన వెంట ఉన్నారు.

# సామాజిక బాధ్యతగా పనిచేయాలి

### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**ప్రజాపక్షం/దేవరకొండ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఐదు రోజుల ఐక్య ఉపాధ్యాయుల వృత్యాంతర శిక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దేవరకొండ నియోజక వర్గంలోని దేవరకొండ,చందంపేట,కొండమల్లేపల్లి, నేరేడుగొమ్ము మండలాల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల మండల స్థాయి శిక్షణ కార్యక్రమం పరిశీలిచారు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు.ప్రైవేటు సంస్థల కన్నా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నాం అన్నారు.విద్యార్దులకు అక్షర జ్ఞానం అందించడంతో పాటు వారిని సామాజిక బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దే గురుతరమైన భాధ్యత ఉపాధ్యాయులపై వుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పాఠశాల ప్రారంభం తరవాత ప్రతి స్కూల్ ను విజిట్ చేస్తానని విద్యార్థుల నైపుణ్యాన్ని తల్లిదండ్రులకు తెలియపరిచాలని అన్నారు.ప్రతి 3 నెలలకు ఒక్కసారి విద్యార్థుల తల్లిదండ్రులతో విద్య కమిటీని ఏర్పాటు చేసి, ప్రత్యేక సమావేశం నిర్వహించాలని అన్నారు.మంచి విజ్ఞానం అందించే భోధనతో పాటు విద్యార్థులను సామాజిక బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు,పాఠశాల ఉపాధ్యాయుల బృందం,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు,ఎన్ఎస్ యూఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి




**ప్రజాపక్షం/చివ్వెంల:** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూర్యాపేట షీటీమ్ మహిళ ఎస్ఐ నీలిమా అన్నారు. శుక్రవారం మండలంలోని స్వామి నారాయణ గురుకుల పాఠశాలలో కెపాసిటి బిల్డింగ్ టీచర్స్ ప్రోగ్రామ్స్ సందర్భంగా సూర్యాపేట షీటీమ్ ఆధ్వర్యంలో డ్రగ్స్, సైబర్ నేరాలపైన 2013 ఫోస్ యాక్టుపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా షీటీమ్ డబ్ల్యూ ఎస్ఐ నీలిమా మాట్లాడుతూ ప్రతి పాఠశాల, కళాశాలలో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులు ఇంటర్నెట్‌ను సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. సైబర్ మోసాగాళ్ల వాల్ల మోసాలకు గురికావద్దని చెప్పారు. బ్యాంకు ఖాతా, ఎటిఎం, ఓటిపి వివరాలు ఇతరులకు తెలియపర్చకూడదని చెప్పారు. సోషల్ మీడియాలో ఇతరులు పెట్టే పోస్టులకు ఆకర్షితులకు గురికావద్దని అన్నారు. మెస్‌జ్‌లో వచ్చే బ్లూ లింక్‌ను అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని అన్నారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీనెంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. అలాగే వేధింపులపై 100 సమాచారం ఇవ్వాలన్నారు.

అకతాయిల పట్ల యువతలు, మహిళలు అప్రమత్తంగా ఉండాలన్నారు. యువత యాప్‌లోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం పోలీస్ బృంద సభ్యులు సాంస్కృతిక కార్యక్రమాలతో వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి అశోక్, డిఆర్‌పిలు దేవరాజు, క్రాంతి, ఉపేంద్ర, లక్ష్మి నారాయణ, షీటీమ్ హెడ్ కానిస్టేబుల్ కవితతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై జిల్లా రైతులకు ప్రోత్సాహం

**ప్రజాపక్షం/నల్లగొండ:** ప్రత్యామ్నాయ పంటల సాగు, ప్రకృతి వ్యవసాయం పట్ల జిల్లా రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. వరి, పత్తి వంటి సంప్రదాయ పంటలే కాకుండా , కూరగాయలు, పండ్ల తోటలు, , వాణిజ్య పంటలు సాగు చేయడం,ప్రకృతి వ్యవసాయం చేసేలా రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు.శుక్రవారం ఉదయాదిత్య భవన్‌లో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు, వ్యవసాయ అధికారులతో రానున్న వానకాలం వ్యవసాయ సాగు సంసిద్ధత పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్ళించాలని, ముఖ్యంగా కంది, కూరగాయలు, పండ్ల తోటలు,అధిక ఆదాయం ఇచ్చే వాణిజ్య పంటల వైపు వారిని మళ్లించాలని తెలిపారు. వీటితో పాటు, ప్రకృతి వ్యవసాయం పై ఎక్కువ దృష్టి కేంద్రీకరించేలా రైతులకు అవగాహన కల్పించాలని, రైతు ఉత్పత్తి సంస్థల ఏర్పాటు, మరింతమంది అభ్యుదయ



రైతుల ను తయారు చేయడం పై దృష్టి సాధించాలని కోరారు .ప్రత్యామ్నాయ పంటలు ,ఉద్యాన పంటలు, కూరగాయల పంటల సాగు, అధిక దిగుబడులు సాధించే అంశాలపై వచ్చేవారం అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు.వ్యవసాయ రంగంలో అద్భుతమైన ఫలితాలు సాధించేందుకు రైతులు, శాస్త్ర వేత్తలు,వ్యవసాయ అధికారులు,ప్రభుత్వం సమగ్ర మైన ఆలోచనతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని కట్టంగూరు రైతు ఉత్పాదక సంస్థ వ్యవస్థాపకులు నంద్యాల నరసింహారెడ్డి అన్నారు. ఈసదస్సులో చందంపేట అభ్యుదయ రైతు పద్మా రెడ్డి ప్రకృతి వ్యవసాయ జిల్లా స్థాయి కమిటీ సభ్యులు అంజిరెడ్డి,ప్రకృతి వ్యవసాయ రైతు జక్కుల వెంకటేష్,రైతు నవీన్ రెడ్డి, శ్రీనివాస్,కోట్టం సత్తిరెడ్డి ,శ్రీనివాసరావు, మందడి గోపాల్ రెడ్డి ,పల్లె జగన్,కనగల్ రాంరెడ్డి, బొడ్డుపల్లి ఈదయ్య, పెద్దఊర పాత ఎల్లయ్య, సాగు, పామాయిల్ తోటల పెంపకం, ప్రకృతి వ్యవసాయం, లాభాలు, దిగుబడులు అంశాలపై వివరించారు.

## మంత్రి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/గుండాల:** మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ ఉద్యమంలో మంత్రి పదవిని త్యాగం చేసి ఆమరణ నిరాహార దీక్ష డైనమిక్ మంత్రి వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండల యువజన అధ్యక్షులు మదూరు నరేష్ రెడ్డి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంత్రి వెంకట్‌రెడ్డి సేవలు వెలకట్టలేవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఏలూరు రామ్ రెడ్డి, బండారు వెంకన్న, ఇమ్మడి దశరథ గుప్తా, కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసిని పరామర్శించిన ఆర్టీఐ కమిషనర్



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో శుక్రవారం మాజీ ఎంపీటీసీ గిద్దె కర్ణాకర్‌ను రాష్ట్ర ఆర్టీఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఇటీవల ప్రమాదం జరిగి, కాలుకు శస్త్రచికిత్స చేయించుకొని దత్తాయపల్లిలోని తన స్వగృహంలో కోలుకుంటున్న మాజీ ఎంపీటీసీని ఆర్టీఐ కమిషనర్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే గాయం నుంచి పూర్తిగా కోలుకుని ప్రజాక్షేత్రంలో ప్రజల్లోకి వెళుతారని, బోరెడ్డి అయోధ్య రెడ్డి ఆత్మస్థైర్యాన్ని నింపారు. ఆయన వెంట గ్రామస్తులు దేవరుప్పుల మల్లేష్, ద్యానబోయిన మల్లేష్, ఎరుకల వెంకటేష్ గౌడ్, జెర్రిపోతుల చంద్రయ్య, ద్యానబోయిన నవీన్, కార్తిక్, గొప్ప కొండల్ రెడ్డి, ధ్యాన బోయిన బొందయ్య, ప్రవీణ్, గుజ్జుక రామ చంద్రయ్య, పోషయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ల కోసం నరమేధం

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలో బిఆర్ఎస్ మునుగోడు నియోజకవర్గ యువజన విభాగం నాయకుడు రాచకొండ గిరి మాట్లాడుతూ పహల్గం దాడిలో 20 మందికి పైగా అమాయకులను కాల్చి చంపిన టెర్రరిస్టులను పట్టుకోలేని కేంద్ర ప్రభుత్వ పాలకులు నరేంద్ర మోడీ అమిత్ షాలు ఆపరేషన్ కగార్ పేరిట ఈ దేశ స్థానికులైన ఆదివాసులపై నరమేధం



సృష్టిస్తుందని దేశంలో పకృతి వనరులు అందరికి సమానంగా దక్కాలని జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో సమానమైన వాట దక్కాలని ఈ భూమి పుత్రులుగా గత కొన్ని దశాబ్దాల నుండి పీడిత ప్రజల తరఫున పోరాటం చేస్తున్న వాళ్లను నిరాయుధులైన సిపిఐమావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవ రాజు లాంటి అగ్ర నాయకులను బూటకపు ఎన్కౌంటర్లు చేసి కాల్చి చంపుతున్నారని ఆయన అన్నారు. ఆదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పలుకుతూ అటవీ ఖనిజ సంపదను కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల మోచేతి నీళ్లు తాగుతుందని విమర్శించారు. ప్రజా జీవితంలో ప్రజాస్వామ్యంలో ఏదో ఒక రూపంలో సమస్యలు ఉన్నత కాలం పోరాటాలు చేసే ప్రజలు పుడుతూనే ఉంటారు ఇప్పటికైనా ఈ కగార్ ఆపరేషన్ విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కాశీరాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రజలకు మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య అన్నారు. శుక్రవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా పట్టణం లోని నెహ్రూ గంజ్ ప్రాంతంలో వడ్డేపల్లి కాశీరాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో



చలివేంద్రం వద్ద ఏర్పాటుచేసిన మజ్జిగను నాంపల్లి భాగ్య ముఖ్య అతిథులుగా హాజరై పంపిణీ చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చడానికి మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్, జిల్లా ఉపాధ్యక్షురాలు బొడ్డుపల్లి జానకి, జనరల్ సెక్రెటరీ సూరెడ్డి సరస్వతి, సెక్రటరీ సదాలక్ష్మి, నవనీత, నిర్మలాదేవి, వడ్డేపల్లి శ్రీ మహాలక్ష్మి, రుద్రమ్మ, లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభివృద్ధికి పాటుపడాలి

**ప్రజాపక్షం/చిట్యాల:** శిక్షణా శిబిరంలో నేర్చుకుంటున్న అంశాలను పాఠశాలల్లో అమలయ్యేలా ఉపాధ్యాయులు చూడాలని సర్వ శిక్ష అభియాన్ ఎఎస్‌పిడి రాధారెడ్డి, జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతిలు అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో గత నాలుగు రోజులుగా ఉపాధ్యాయుల కోసం నిర్వహిస్తున్న శిక్షణా శిబిరాన్ని వారు శుక్రవారం వేరువేరుగా సందర్శించి



ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల అభ్యున్నతి కోసం ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజన వసతి తదితర అంశాల పట్ల తల్లిదండ్రులలో అవగాహన పెంచాలని అన్నారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ఇంటింటి ప్రచారం చేపట్టాలని సూచించారు. ఉపాధ్యాయులు భోదన, అభ్యసన కార్యక్రమాలను మెరుగుపరుచుకోవాలని, విద్యా ప్రమాణాలు, కనీస అభ్యాసన సామర్థ్యాలు తెలుసుకోవాలని అన్నారు. విద్యార్థులకు పరిసరాలను అనుసంధానం చేస్తూ పాఠ్యాంశాలు నేర్చుకునేలా చేయాలని, వారిని శారీరకంగా, మానసికంగా అభివృద్ధి పరచాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సైదానాయక్, రిసోర్స్ పర్సన్‌లు కరుణాకర్, అశోక్‌రెడ్డి, అంజయ్య, రెహానా కౌసర్, విజయ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి కృషి చేయాలి



**ప్రజాపక్షం/కోదాడ:**విద్యార్థుల్లో దాగిఉన్న అంతర్గత సంపూర్ణతను సాకారం చేయడమే విద్యాలక్ష్యమని మండల విద్యాధికారి, కోర్స్ కోఆర్డినేటర్ మహ్మమద్ సలీంషరీఫ్ అన్నారు. శుక్రవారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆసక్తికరంగా, అర్థవంతంగా బోధన జరిపేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, నూతన సాంకేతికతను ఉపయోగించి బోధనను మరింత సులువుగా, అర్థవంతంగా చేసేందుకు అందిస్తున్న ఈ శిక్షణను ఉపయోగించుకోవాలని కోరారు. విద్యార్థుల స్థాయికి అనుగుణంగా బోధనను ఆసక్తికరంగా చేస్తూ ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం మార్కేండేయ, ఉపాధ్యాయులు ఖాజామియా, వేణుకుమార్, శ్రీనివాసరెడ్డి, డిఆర్పీ అనిల్‌కుమార్, ఎమ్మార్పీలు రామానాయక్, వేణుబాబు, పద్మ, రవిచందర్, అజీముద్దీన్, సుమయ్య, పర్వీన్, అంకులయ్య, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల ప్రాంతాలలో మొక్కలు పెంచి వాటిని సంరక్షించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** చెరువుల ప్రాంతాలలో మొక్కలు పెంచి వాటిని పరిరక్షణకు స్వయం సహాయక మహిళ సంఘాలు చూసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం అమృత్ 2.0 భాగంగా ఉమెన్ ఫర్ ట్రీ కార్యక్రమంను పట్టణంలోని నల్లచెరువు వద్ద నిర్వహించారు. పట్టణంలో గల నర్సరీని సభ్యులకు చూపించి మొక్కలు ఏలా పెట్టాలో వాటిని ఏ విధంగా కాపాడాలో వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇఇ యమ్.కిరణ్, శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, టివో రాజారెడ్డి, మోప్మా టిఎంసి శ్వేత, మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం సీనియర్ నాయకులు పోటు పుల్లయ్యను పరామర్శించిన సిపిఎం రాష్ట్ర నాయకులు

**ప్రజాపక్షం/మునగాల:** సిపిఎం సీనియర్ నాయకులు పోటు పుల్లయ్యను శుక్రవారం సిపిఎం రాష్ట్ర నాయకులు, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నంద్యాల నర్సింహారెడ్డి పాత జ్ఞాపకాలను గుర్తు చేశారు. అనారోగ్యం నుండి త్వరగా కోలుకొని ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నాలని ఆకాంక్షించారు. ఆయన వెంట సిపిఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిపిఎం గ్రామ కార్యదర్శి నందిగామ సైదులు, మాజీ సర్పంచ్ రావుల పెంట వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ బ్రహ్మం, సింగిల్ విండో డైరెక్టర్ శంభయ్యలు ఉన్నారు.

## కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని రాజస్వ మండలాధికారి, భువనగిరి కృష్ణారెడ్డి ఆదేశించారు. శుక్రవారం మండలంలోని పిఏసిఎస్ మానాయికుంట ధాన్యం కేంద్రంను పరిశీలించారు. ఆయన వెంట తహశీల్దార్ శేషగిరిరావు, వ్యవసాయ అధికారి పాండురంగా చారి, సిఈవో (పిఏసిఎస్) వెంకటేశ్వర్లు, ఎఆర్ఐ ఉపేందర్, ఎఈవో నవనీత ఉన్నారు.

## టలిగొండలో జూన్ 7,8న బొడ్రాయి పండుగ



**ప్రజాపక్షం/వలిగొండ:** వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ శీతల పరమేశ్వరి అమ్మవారి పండగను జూన్ 7,8 నిర్వహించాలని శనివారం శ్రీ శ్రీ తల పరమేశ్వరి అమ్మవారి గణపతి పూజ, పుణ్యవచనం, పంచామృతాలు, అభిషేకం, హోమం నివేదన తర్వాత ఉదయం 10:00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఆడపడుచులతో జలాభిషేకం నిర్వహించాలని మంత్ర పుష్పం అదే రోజు బలిహరణ ఉంటుందని, ఆదివారం అమ్మవారి అలంకరణ ఆ తరువాత ఉదయం 10 గంటల నుండి పోసుకొని బోనాలు సమర్పించాలని ఈ కార్యక్రమంలో అర్చకులు గ్రామ పెద్దలు తెలిపారు.

## మహిళా సంఘాల అభివృద్ధి కోసం కృషి చేయాలి



**ప్రజాపక్షం/బీబీనగర్:** మహిళా సంఘాల అభివృద్ధి పథంలో నడిపేందుకు మహిళా సమాఖ్య కృషి చేయాలని డిఆర్డిఏ పిడి నాగిరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలం కేంద్రంలో శ్రీ శక్తి ఉపాధి హామీ భవనంలో జరిగిన మండల సమాఖ్య ఎన్నికల్లో అధ్యక్షురాలుగా టీ.ప్రజావాణి, కార్యదర్శిగా డి.బాలమని, కోశాధికారిగా ఏ.జ్యోతిని ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం పిడి మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసే బ్యాంకు లోన్ల ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపిఎం ఐబి శ్రీనివాస్, సీసీలు మల్లేశం, నర్మదా, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డికి ఘనంగా సన్మానం

**ప్రజాపక్షం/చండూరుః** భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడుగా రెండవ సారి నియమితులై మొదటి సారి చండూరుకు పట్టణానికి వచ్చిన డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డికి బిజెపి చండూరు మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ చండూరులోని తన నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి పక్కీరు మోహన్‌రెడ్డి, బిజెవైఎం రాష్ట్ర నాయకుడు పిన్నింటి నరేందర్‌రెడ్డి, బిజెవైఎం జిల్లా కార్యదర్శి గుండ్లపల్లి శాంతి స్వరూప్ ,బిజెపి పట్టణ కోశాధికారి శ్రీ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంఎల్ఎ రాజగోపాల్‌రెడ్డి



**ప్రజాపక్షం/చండూరుః** కాంగ్రేస్ పార్టీ చండూరు మండల మాజీ అధ్యక్షుడు , చండూరు మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు కూతురు వివాహం శుక్రవారం రోజున మండల పరిధిలోని ఉడుతలపల్లి గ్రామంలోని విజిల్ అండ్ సన్స్ గార్డెన్ లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు మునుగోడు ఎంఎల్ఎ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై నూతన వధువరులు ప్రత్యూష సాయికృష్ణలను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం , చండూరు మున్సిపల్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ , మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేశ్ యాదవ్ , డిసిసిబి డైరెక్టర్ కోడి సుష్మావెంకన్న , ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు , ఎఎంసి డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు , కలిమికొండ జనార్ధన్ , నల్లగంటి మల్లేశం , సుజాఉద్దీన్ , సంకోజు బ్రహ్మం , డాక్టర్ నాగిళ్ల నర్సింహ్మా, అబ్బనబోయిన అంజయ్య యాదవ్ , ఇరిగి వెంకటేశం , ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ అధికారులను సస్పెండ్ చేయాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పేదవాడు చదువుకోవాల్సిన ప్రాథమిక విద్య కనుమరుగవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, యంత్రాంగం నల్లగొండ జిల్లాలో సుమారు 298 ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు కారణమవుతున్న జిల్లా విద్యాశాఖ అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యాశఖాఖ అధికారులే కార్పోరేట్ పాఠశాలలకు కొమ్ముకాస్తూ విచ్చలవిడిగా ప్రైవేట్ పాఠశాలలకు అనుమతులు ఇచ్చి ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తునానరని అన్నారు. జిల్లాలో 298 ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు గురవుతున్నాయంటే రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వం పేదల పక్షాన ఆలోచించి ప్రతి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్ది పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఆధునిక బోధనా పద్ధతులకు శిక్షణలు ఉపయోగపడుతాయి



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునీక బోధనా పద్ధతులు అమలుపరచడానికి ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణలు ఉపయోగపడుతాయని జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి అన్నారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో దామరచర్ల, మిర్యాలగూడ, అడవిదేవులపల్లి మండలాలకు చెందిన ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. విద్యాశాఖ ఆదేశానుసారం పాఠశాల పునః ప్రారంభానికి ముందే ప్రతి ఉపాధ్యాయుడు ఐదు రోజుల శిక్షణ పొంది ఉండాలన్నారు. శిక్షణ అంశాలను ఉపాధ్యాయుల నుంచి అడిగి తెలుసుకోని సమాధానాలు రాబట్టారు. శిక్షణలో ఉపాధ్యాయులకు అందుతున్న వసతులు, భోజనా సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయిలోనే గుణాత్మక విద్యను అమలుపరిచి తల్లిదండ్రుల కోరిక మేరకు ఆంగ్ల మాధ్యమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మాతృభాషా తెలుగులో విద్యార్థులందరు దారాళంగా చదవడం, రాయడం వంటి నైపుణ్యాలను మెరుగుపరచాలని అన్నారు. జూన్ 6 నుంచి ఉపాధ్యాయులందరు బడిబాట కార్యక్రమంలో పాల్గొని ఆవాస ప్రాంతంలో ఉన్న బడీడు విద్యార్థులను కలిసి పేర్లు నమోదు చేయించాలని అన్నారు. ఆయన వెంట ఎంఈవోలు లావూరి బాలు, ఎం.బాలాజీనాయక్, ఆర్.వరలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మందికి గాయాలు




**ప్రజాపక్షం/బీబీనగర్:** వరంగల్ నుండి హైదరాబాద్ వెళ్లే జాతీయ రహదారి 163 పై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది కుటుంబం కుటుంబ సభ్యులు గాయాలైన సంఘటన వెలుగులోనికి వచ్చింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం పెద్ద మంగళారం గ్రామానికి చెందిన చేగోని రామస్వామి లక్ష్మి దంపతులు గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా లక్ష్మీనరసింహస్వామి దర్శించుకుని శుక్రవారం ఉదయము స్వగ్రామానికి ప్రయాణమయ్యారు. బీబీనగర్ మండల కేంద్రానికి చేరుకోగానే వాహనం అదుపు తప్పి బోల్తాపడడంతో అందులో ప్రయాణిస్తున్న రామస్వామి కోడళ్ళు మనుమలు మనుమరాలు తీవ్ర గాయాలైనట్లు గాయాలైన వారిని భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

## ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపాలి : జూలకంటి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** చత్తీస్‌ఘడ్‌లో జరుగుతున్న ఆపరేషన్ కగార్‌ను ప్రభుత్వం వెంటనే ఆపాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసీల కోసం పోరాడుతున్న మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో దేశద్రోహులుగా, ఉగ్రవాదులలాగా కక్షపూరితంగా చంపుతున్నారని అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులపై చర్చలు జరపాలని అన్నారు. కాశ్మీర్‌లో 27 మంది పర్యటకులను కాల్చి చంపిన ఉగ్రవాదులను ఇప్పటివరకు పట్టుకోలేదేని, పీవోకేను స్వాదీనం చేసుకోలేదని ఏం సాధించారని యుద్ధం ఆపారని ప్రశ్నించారు. ఆపరేషన్ కగార్‌పై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని, పార్లమెంట్‌లో చర్చించాలన్నారు. కార్యక్రమంలో డబ్బికార్ మల్లేష్, మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు, రవినాయక్, వినోద్‌నాయక్, తిరుపతి రామ్మూర్తి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నూనెముంతల సంతోష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాడా శశిధర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ ఏకు సంతోష్ రెడ్డి, బొడిగె బిక్షపతి, ఓర్సు యాదగిరి, బచ్చే రాములు, పంతుల భూపాల్, పులి సత్తయ్య, కంచర్ల మధు, పన్నీరు నరసింహ, పంతుల శేఖర్, ఆడపు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి వస్త్రాలను ధరించాలని ఎమ్మార్వోకు వినతి



**ప్రజాపక్షం/భూధన్ పోచంపల్లి :** పోచంపల్లికి నూతన తహసిల్దారుగా పదవి బాధ్యతలు స్వీకరించిన పి.శ్రీనివాస రెడ్డిని కలిసి సన్మానం చేసి అలాగే ప్రభుత్వ ఉద్యోగులందరూ చేనేత వస్త్రాలు ధరించాలని కోరారు. చేనేత పద్మశాలి కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గుత్తా వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొమ్మ హరిశంకర్, సహాయ కార్యదర్శి బిట్ల గణేష్, కోశాధికారి రుద్ర సూర్యప్రకాష్, చేనేత నాయకులు వేముల ఆనంద్, భోగ నరసింహ తదితరులు ఆయనతోపాటు సన్మానించారు.

